ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

గూడూరు, ఆగస్టు 25: కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేయకుండా మభ్య పెడుతున్నదని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం గూడూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని, పథకాలు అందని బాధితులు వేల సంఖ్యలో ఉన్నారన్నారు. రుణమాఫీ కనీసం 50శాతం మంది రైతులకు కూడా కాలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని, నాయకులు పార్టీ విధానాలకు కట్టుబడి ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంతోష్‌రావు, మండల కార్యదర్శి నూకల సురేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, రహీం, కతార్‌సింగ్, నర్సింహానాయక్, నాగరాజు, రాములు, కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వెంకన్న

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న వెంకన్న

గూడూరు, ఆగస్టు 25: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 రోజుల జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొని ప్రైవేట్ కంపెనీలకు డాటా అందించిందే తప్ప ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించారు. చాలా మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, పాకాల, మున్నేరు వాగులపై లిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, నాయకులు బందెల వీరస్వామి, ఎస్కే సలీం, ఎడ్లపల్లి రమేశ్, నర్సింహారెడ్డి, బుచ్చిరామయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

యాకయ్య (ఫైల్)

చిన్నగూడూరు, ఆగస్టు 25: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై ఝాన్సీ, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. చిన్నగూడూరుకు చెందిన గంగరబోయిన యాకయ్య(60)గ్రామ పంచాయతీలో ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉగ్గంపల్లిలో బంధువుల వివాహవేడుకకు హాజరై సాయంత్రం చిన్నగూడూరు తుమ్మిడి చెరువులో చేపలవేటకు వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో వల కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగిపోయాడు. పెళ్లికి వెళ్లిన యాకయ్య రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకి దొరకలేదు. ఆదివారం ఉదయం చెరువులో మృతదేహం కనిపించడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. చెరువుకట్ట వద్ద దోతి, చెప్పులు కనిపించడంతో యాకయ్యగా గుర్తించారు. ఎస్సై మృతదేహాన్ని జిల్లా వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

60 క్వింటాళ్ల బెల్లం, 2 క్వింటాళ్ల పటిక పట్టివేత

డీసీఎం, ఆటో, బైక్‌లు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న వాహనాలు, బెల్లంతో ఎక్సైజ్ సీఐ

గూడూరు, ఆగస్టు 25: ఎక్సైజ్ పోలీసుల దాడుల్లో భారీగా నల్లబెల్లం, పటిక, గుడుంబాతోపాటు 4 వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. మండలంలోని దుబ్బగూడెం, చిల్లగండితండాలో ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి బెల్లం, పట్టిక స్థావరాలపై ఆదివారం దాడులు చేశారు. 60 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటిక, 60లీటర్ల గుడుంబా, డీసీఎం, ఆటో, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దాడిలో పట్టుబడిన భూక్యా బావ్‌సింగ్, బానోత్ దేవ్‌సింగ్, అజ్మీరా చిన్న, లావుడ్యా బాలు, మీసాల వెంకటరమణ, డేరంగుల శివకుమార్, అజ్మీరా సూర్య, గుగులోత్ జ్యోతిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్లు సుధాకర్, నరేశ్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, యుగేంధర్, గద్దర్, సాయిరాం, మనోజ్, మల్లికార్జున్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.

NTW-320314

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-318996

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.

NT-331671

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

ఎంపీడీవో కార్యాలయం పక్కన నిలిచిన మురుగునీరు

జయపురంలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

పారిశుధ్యం అస్తవ్యస్తం

- గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారమే..
- డ్రైనేజీలు, రహదారులపై పారుతున్న సిల్ట్, బుదర
- అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు

నర్సింహులపేట, ఆగస్టు 25: మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎంపీడీవో కార్యాలయం పక్కన కాల్వ సరిగా లేక పోవడంతో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి తోడు దోమలు వ్యాప్తి చెందడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ హాస్టల్‌కు వేళ్లే దారికి పక్కన ఉండడంతో పాటు వర్షం వచ్చిన సమయంలో మురుగు నీరంత హాస్టల్ గేట్ ఎదుట నుంచి ప్రవహిస్తోందని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య కార్యాలయం పక్కన, కొమ్ములవంచ ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ చెత్త పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుధ్య పనులు చేయించి తమ ఆరోగ్యం కాపాడాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

దోమలతో పరేషాన్..

ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురికావడం, అధికారులు పట్టించుకోక పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత వైద్యాధికారులు నామమాత్రంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు పెట్టినట్లు ఒకరిద్దరి ఇండ్లకు వెళ్తున్నారని, ఎలాంటి సమాచారం లేకుండా 10 గంటల తర్వాత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు అశ్రద్ధ, కార్యదర్శులు సమయపాలన లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని, ఇండ్ల మధ్యలో రోడ్డుకు ఇరువైపులా చెత్తతో గ్రామాలు, తండాలు దర్శనమిస్తున్నాయి. దీంతో దోమల బారిన పడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ప్రత్యేకాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీడ్స్, ఫెస్టిసైడ్స్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

శ్రీనివాస్

కేసముద్రం, ఆగస్టు 25: సీడ్స్, ఫెస్టిసైడ్స్ ఎంప్లాయీస్ యూనియన్ మండల అధ్యక్షుడిగా గండి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ముదిగిరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కంచ అశోక్, కోశాధికారిగా భూక్యా రమేశ్, సహాయ కార్యదర్శిగా కత్తుల లింగస్వామి, కార్యవర్గ సభ్యులుగా కోరుకొండ వెంకట్, కంచ విజేందర్, నీలం ఎలేందర్, కొత్త వాసుదేవరెడ్డి, బోడ యాకన్న, ముఖ్య సలహాదారుడిగా అశోక్, నూకల వెంకన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రవి, నవీన్, సందీఫ్, శ్రీను ఉన్నారు.

సొసైటీలో అక్రమాలపై విచారణ జరపాలి

బయ్యారం, ఆగస్టు 25: బయ్యారం సహకార పరపతి సంఘంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సొసైటీ చైర్మన్ అధికారాన్ని అడ్డు పెట్టుకొని రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు తెలియకుండానే వారి పేర్లపై నకిలీ ఖాతాలు తెరచి రుణాలు తీసుకొని రైతుల సొమ్మును కాజేస్తున్నారన్నారు. ప్రజాపాలనలో రైతులను రాజు చేయడమంటే వారిని మోసం చేసి సొమ్ము కాజేయడమా? అని ప్రశ్నించారు. సొసైటీ అవకతవకలపై కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ విజయ, రాథోడ్, మంగమ్మ, వీరన్న, చంద్రకళ, నరేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 25: ప్రైవేట్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు మురళి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ప్రైవేట్ టీచర్ అసోసియేషన్ అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా గండు మురళి, ప్రధాన కార్యదర్శిగా చేపూరి రవి, కోశాధికారిగా మాశెట్టి రాంబాబు, ఉపాధ్యక్షులుగా కావటి లక్ష్మణ్, రాజశేఖర్, ఎస్‌కే గౌస్ పాషా, సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా అశోక్, కుమార్, యాకయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా శరత్‌ను ఎన్నుకున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 25: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని, ప్రతి ఒక్కరూ హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు రమణ, ఉపేంద్ర, రమాదేవి, జ్యోతి, విజయ, మంజుల పాల్గొన్నారు.

విషజ్వరంతో చిన్నారి మృతి

కొత్తగూడ, ఆగస్టు 25: విష జ్వరంతో 18 నెలల చిన్నారి మృతి చెందిన ఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయతీ పరిధి హనుమాన్ తండాలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్– సంధ్య కుమార్తె రూప (18 నెలలు) చిన్నారికి ఐదు రోజులుగా జ్వరం వస్తుండడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదివారం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, హనుమాన్ తండాలోని 20 కుటుంబాలు విషజ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నాయి. తండాలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు. వైద్యాధికారులు పట్టణాల్లో ఉంటూ పల్లెలో కొలువు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ గ్రామీణా స్థాయిలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు

బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

దంతాలపల్లి, ఆగస్టు 25: మండలంలోని దాట్ల గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన కుండలో నైవేద్యం వండి పసుపు, కుంకుమ, వేపాకుతో బోనం తయారు చేసి మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించారు. పిల్లాపాలలు చల్లంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

'ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన' కొనసాగించాలి

దాతలు గోపాల్‌రెడ్డి, ప్రమీలాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి, ప్రమీలా దేవి

గార్ల, ఆగస్టు 25: మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24 నుంచి 28 వరకు నిర్ణయించిన ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కొనసాగించాలని ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ దాతలు పులి గోపాల్‌రెడ్డి, ప్రమీలా దేవీ అన్నారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 24 నుంచి ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన కొనసాగించాల్సి ఉండగా ఆలయ కార్యనిర్వహణాధికారి నందనం కవిత వాయిదా వేసిందన్నారు. కేవలం ఈ కార్యక్రమం కోసమే అమెరికా నుంచి వచ్చారని, ఆలయ పనులు రాజకీయాలకు అతీతంగా జరగాలని, కార్యక్రమం వాయిదా వేయడం సరికాదన్నారు. ఆలయ నిర్మాణం కోసం గతంలో రూ.1.10 కోట్లు విరాళంగా ఇచ్చి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. రెండు నెలల క్రితం ఆలయంలో ధ్వజస్తంభం కూలిపోవడంతో పునఃప్రతిష్ఠాపన చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆలయ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. సమావేశంలో పూజారులు, అర్చకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను అన్నివిధాలా ఆదుకుంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, ఆగస్టు 25: సమాజంలో పేదలకు అన్ని విధాలుగా సహకరించే ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం, వారి అభివృద్ధికి సహకరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు బిజ్జాల అనిల్‌కుమార్ అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణమాస వనభోజనాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని, సంఘాలు ఏర్పడి సేవ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వందేటి అశోక్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీశంకర్, వజినపల్లి అనిల్‌కుమార్, మచ్చ సోమయ్య, సామ రామ్మూర్తి, వల్లపు మధు, సత్యనారాయణ, వాసవీక్లబ్ ప్రతినిధులు గార్లపాటి శ్రీనివాస్, గంప సాంబమూర్తి, బిజ్జాల అనిల్‌కుమార్, రాము, రాంబాబు, రవి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో సేవలు మరువలేనివి

ఏవోను సన్మానిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

నెల్లికుదురు, ఆగస్టు 25: రైతులకు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి అందించిన సేవలు మరువలేనివని శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, ఎరువులు, ఫెస్టిసైడ్స్ డీలర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వేముల బాబ్జి అన్నారు. రవీందర్‌రెడ్డి వరంగల్ అర్బన్ మండలానికి బదిలీపై వెళ్లగా ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతు వేదికలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రైతులు, ఏఈవోలు, ఎరువులు, ఫెస్టిసైడ్స్ డీలర్ల అసోసియేషన్, నాయకులు పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఎర్రబెల్లిగూడెం సొసైటీ చైర్మన్ దేవేందర్‌రావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వేముల బాబ్జి, ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సభ్యులు రఘుపతి, వినయ్, నాయకులు పాల్గొన్నారు.

పిల్లల కోసం తల్లడిల్లిన తల్లి కోతులు

కేసముద్రం మార్కెట్ గేటు వద్ద, కల్వలలో మృతి చెందిన పిల్ల కోతుల వద్ద కూర్చున్న తల్లి కోతులు

కేసముద్రం, ఆగస్టు 25: సృష్టిలో తల్లి ప్రేమకు మించినది మరొకటి లేదు. ఆ మాతృత్వానికి కొలమానం అసలే వుండదు. మనుషులకే కాదు, జంతువుల్లోనూ ప్రేమ, కోపం, ద్వేషం ఉంటాయి. బిడ్డలకు హాని జరిగితే తల్లి తల్లడిస్తుంది.. వివరాల్లోకి వెళితే.. కేసముద్రంలోని మార్కెట్ గేట్ వద్ద ఆదివారం పిల్ల కోతి మృతి చెందగా తల్లి కోతి బిడ్డ వద్ద కొంత సేపు దీనంగా కూర్చున్నది. మృతి చెందిన పిల్ల కోతి వద్దకు ప్రజలు రాకుండా, మరి కొన్ని కోతులు చుట్టూ కూర్చున్నాయి. అదేవిధంగా కల్వల గ్రామంలో రోడ్డుపై ఓ పిల్ల కోతి మృతి చెంది ఉండగా, అక్కడికి వచ్చిన తల్లి కోతి బిడ్డను చేతులతో తీసుకొని అటు.. ఇటు కదిలించగా చలనం లేకపోవడంతో కొద్దిసేపు దీనంగా కూర్చున్నది. అక్కడికి కోతుల గుంపు రాగా ప్రజలు వాటిని దూరంగా పంపించినప్పటికీ తల్లి కోతి మాత్రం మృతి చెందిన పిల్ల కోతి వద్దనే ఉన్నది. కొంత సమయం తర్వాత పిల్ల కోతిని తీసుకెళ్లింది. కోతులు మృతి చెందిన మరో కోతిపై చూపిస్తున్న ప్రేమను చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.

నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట, ఆగస్టు 25: రాష్ట్రవ్యాప్తంగా కేజీవీబీ పాఠశాలల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో నాన్‌టీచింగ్ సిబ్బందితో ఈ నెల 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ కరపత్రాలను ఆయన విడుదల చేసి అనంతరం సమావేశంలో మాట్లాడారు. చట్ట ప్రకారం ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 18వేలు చెల్లిస్తూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. 'చలో ఎస్‌పీడీ కార్యాలయం'ను జయప్రదం చేయాలన్నారు. రేణుక, పుల్లమ్మ కౌసల్య, విజయ, సునీత ఉన్నారు.

రైతు రాజ్యస్థాపనే 'కిసాన్ పరివార్' లక్ష్యం

సంస్థ సీఈవో వివేక్

భూమిపూజ చేస్తున్న సంస్థ సీఈవో వివేక్

కురవి(సీరోలు), ఆగస్టు 25 : కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానావత్ భూపాల్‌నాయక్ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఐదు సూత్రాల హామీ ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభానికి భూమిపూజ చేశారు. అనంతరం కందికొండ లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో సీరోలు, కురవి మండలాల ఇన్‌చార్జులు విష్ణునాయక్, భీమా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు రాజ్యమే లక్ష్యంగా కిసాన్ పరివార్ సంస్థ పని చేస్తోందన్నారు. నియోజకవర్గంలో పామాయిల్ కంపెనీ, మూడు ప్రాసెసింగ్ యూనిట్లు, సాఫ్ట్ వేర్ కంపెనీ, ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భీమానాయక్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమిపూజ చేసిన కిసాన్ పరివార్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలలో సంస్థ సభ్యులు సురేశ్, హరిబాబు, మరిపెడ, నర్సింహులపేట, డోర్నకల్, చిన్నగూడూరు మండలాల ఇన్‌చార్జులు ఎడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, గణేశ్, రామ్మూర్తి, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

పెద్దవంగర, ఆగస్టు 25: ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తప్పక పాటించాలని డాక్టర్ కోట నరేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాలలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. నీరు నిల్వ లేకుండా దోమల నివారణా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, బాలవికాస ప్రతినిధులు రమ, శైలజ, సరిత, వైద్యసిబ్బంది కిరణ్, రాధాకృష్ణ, చరణ్, సందీప్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న యూత్ సభ్యులు

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

దంతాలపల్లి, ఆగస్టు 25: మండలంలోని దాట్లలో ముదిరాజ్‌లు చేపట్టిన పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం గ్రామ చేగువేరా యూత్ సభ్యులు రూ.40వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు ముదిరాజ్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు చిదర వెంకటరమణ, చిత్తలూరి నవీన్, చిట్యాల నవీన్, గుండగాని హరీశ్, బోర శ్యామ్, కొమ్మునేని యాకాంత్, పాడిశెట్టి ప్రవీణ్, ధర్మారావు, లింగస్వామి, సురేశ్, ప్రసాద్, కమల్, రాజశేఖర్, మహేశ్, లక్ష్మణ్, ప్రభు, వెంకట్, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల సస్పెన్షన్

గూడూరు, ఆగస్టు 25: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు గూడూరు ట్రాన్స్‌కో ఏడీఈ కవిత ఆదివారం తెలిపారు. భూపతిపేట సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం గుగులోత్ బిక్కు అనే కౌలు రైతుకు తీవ్ర గాయాలైన సంఘటనలో ప్రాథమిక సమాచారం మేరకు లైన్‌మెన్ భాస్కర్, ఆపరేటర్ యాకస్వామిని డీఈ విజయ్ సస్పెండ్ చేసినట్లు ఏడీఈ కవిత తెలిపారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నెల్లికుదురు, ఆగస్టు 25: ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ మండల కమిటీ